
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

పీవీ నరసింహారావుకు భారతరత్న
తెలుగుజాతికి గర్వకారణం

- జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



నవతెలంగాణ-మద్నూర్

మాజీ ప్రధాని, తెలంగాణ బిడ్డ, ఆర్థిక కోవిదుడు, బహుభాషా వేత్త పీవీ నరసింహారావుకు భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'భారతరత్న అవార్డు' దక్కడం యావత్ తెలుగు జాతికి గర్వకారణమని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు హర్షం వ్యక్తం చేశారు. దేశానికి ఆ మహనీయుడు చేసిన సేవలు స్మరించుకుందాం అంటూ పిలుపునిచ్చారు.

12న ఐటీఐలో ఉపాధి కల్పన, శిక్షణ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వ ఉపాధి కల్పన, శిక్షణ శాఖ, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కేంద్రం(ఐ.టి.ఐ), బాలుర, నిజామాబాద్ నందు ఈనెల 12 న ఉదయం 9.30కి అప్రెంటిస్ షిప్ మేళా (పిఎం ఎస్ఎం) నిర్వహిస్తామని ఐటిఐ జిల్లా కన్వీనర్ ఎం.కోటిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఐటిఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీలలో వివిధ కోర్సులు పూర్తి చేసి 18 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ మేళా కు వచ్చే అభ్యర్థులు వెబ్ సైట్ www.apprenticeship.org.inలో రిజిస్టర్ చేసుకొని, ఎస్ఎస్సి, ఐటిఐ, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో లను ఒరిజినల్స్ తో పాటు ఒక (1) సెట్టు జిరాక్స్ తీసుకురావాలని తెలిపారు. ఈ మేళాకు హైదరాబాద్ నుండి మహీంద్ర అండ్ మహీంద్ర, మేధా, సర్వో డ్రైవ్ ప్రైవేటు లిమిటెడ్, వరుణ్ మోటార్స్, సుక్జీత్ స్టార్చ్ మిల్ లాంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు వచ్చి అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు. వివిధ కంపెనీలలో దాదాపు 250 వరకు అప్రెంటిస్ ఖాళీలను భర్తీ చేయనున్నామని, మరిన్ని వివరాలకు 9441784849 నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఖాకీల కాంప్రమైజ్

- దళిత యువతిని వివస్త్ర చేసి దాడి చేసినా రాజీ చేసుకోవాలంటూ సలహా
- ఎస్పీని కలవడంతో ఎట్టకేలకు కేసు నమోదు
- వెలుగులోకి రాని ఘటనలెన్నో..?

నవతెలంగాణ-రామారెడ్డి

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఈసన్నపల్లిలో దళితయువతిని వివస్త్రను చేసి దాడి చేసి కారంపొడి చల్లిన నిందితులపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు.. కాంప్రమైజ్ కావాలంటూ బాధితులకు ఉచిత సలహాలు ఇచ్చారు. దాడి ఘటన జరిగి ఐదు రోజులవుతున్నా.. పోలీసులకు పూర్తి సమాచారం ఉన్నా.. చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. చివరికి ఎస్పీని బాధితులు కలవడంతో పోలీసులు అర్ధరాత్రి వేళ హుటాహుటిన కేసు నమోదు చేయడం గమనార్హం. ఇటీవల కాలంలో పోలీసుల తీరు వివాదాస్పదమవుతూనే ఉంది.

బాధితులు, స్థానికుల వివరాల ప్రకారం.. మాచారెడ్డి మండలం అక్కాపూర్ గ్రామానికి చెందిన సందాని నరేష్, అదే గ్రామానికి చెందిన నాగారపు సాధ్యతో 2021 డిసెంబర్ 24న ఇల్లరికం వివాహం జరిగింది. వారికి ఏడాదిన్నర వయసున్న పాప ఉంది. నరేశ్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తుండేవాడు. ఈ క్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలానికి చెందిన దళిత యువతి.. తన అమ్మమ్మ గారింటికి అక్కాపూర్ వస్తుండటంతో ఇరువురి మధ్య పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. రామారెడ్డి మండలం కన్నాపూర్ ఆలయంలో వివాహం చేసుకొని.. గత ఎనిమిది నెలల నుండి సహజీవనం చేస్తున్నారు. ఇస్సన్నపల్లిలో ఉంటూ నరేష్ స్థానిక రైస్ మిల్ లో పనిచేస్తున్నారు. యువతి కూలి పని చేస్తూ జీవిస్తున్నారు. ఈ క్రమంలో నాలుగో తేదీ ఆదివారం రాత్రి 10 గంటలకు నరేష్ భార్యకు సంబంధించిన అత్త మామతో పాటు బంధువులు, వీరు ఉంటున్న రూమ్ లోకి చొరబడి మహిళ అని చూడకుండా ఇద్దరినీ వివస్త్రను చేసి కారం పొడి చల్లుకుంటూ దాడి చేశారు. దాడికి పాల్పడుతూ వీడియోలు ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్‌చేశారు. దాదాపు రాత్రి 11 గంటల సమయంలో మాచారెడ్డి మండలం అక్కాపూర్‌కు తీసుకెళ్లి, రాత్రి రెండు గంటల వరకు నరేష్‌ను కరెంటు స్తంభానికి కట్టేశారు. ఉదయం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు తరలించగా, సాయంత్రం ఏడు గంటల వరకు ఉన్నా పోలీసులు కాంప్రమైజ్ కావాలని ఒత్తిడి తెచ్చి ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం గమనార్హం. తిరిగి ఇసనపల్లి వచ్చి బుధవారం రామారెడ్డి ఎస్సైని సంప్రదించినా కాంప్రమైస్ కావాలనే సలహానే వచ్చింది. దీంతో బాధితులు శుక్రవారం జిల్లా ఎస్పీని సంప్రదించడంతో హుటాహుటిన రాత్రి కేసు నమోదు చేసినట్లు బాధితులు తెలిపారు. దళిత మహిళపై దాడి చేయటం హేయమైన చర్య అని, దళిత సంఘాలు, బాధితులు, ప్రజలు దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి.



బాధితులు

నిందితులను కఠినంగా శిక్షించాలి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ అధ్యక్షులు కొంగర వెంకటి

మాచారెడ్డి : ప్రేమించి పెళ్లి చేసుకున్న దంపతులను వివస్త్ర చేసి దాడి చేసి వీడియోలు చిత్రీకరించిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కొంగరి వెంకటి శుక్రవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ గంరావుపేట మండలానికి చెందిన దళిత మహిళను అక్కాపూర్ గ్రామానికి చెందినటువంటి సందాని నరేష్ ప్రేమించి రెండవ వివాహం చేసుకున్నారు. ఏదైనా వివాదం ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ వారిని అమానుషంగా బట్టలు ఊడదీసి నగ్నంగా ఊరేగింపు చేసి కారంపూడి చల్లుకుంటూ కొట్టడం అనేది అత్యంత పాపవిషకమైన చర్య అని అన్నారు. అంటరానితనం కుల వివక్ష కారణంగా ఆ విధంగా చేసిన వారిపైన ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారి దాడిలో పాల్గొన్న వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించండి

- వినాశకర విధానాలపై చార్జ్‌షీట్ ప్రకటించండి
- 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం : సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్రంలోని బిజెపి అవలంభిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వ వినాశకర విధానాలపై చార్జిషీట్ ప్రకటించాలని నాయకులు డిమాండ్ చేస్తూ అదే విధంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ అర్బన్ లో మున్సిపల్ జోన్‌ల వారీగా సమ్మె సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ కరపత్రాలు పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడారు. ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె గ్రామీణ బంధు జయప్రదం చేయాలని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చి పది సంవత్సరాలు పూర్తయినా రైతంగా కార్మిక వర్గ ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. అనేక మోసపూరిత నినాదాలతో కాలం వెళ్లదీసింది. బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ అమలుకై నోచుకోలేదు. నిరుద్యోగం గత 50 ఏండ్ల గరిష్ట స్థాయికి చేరింది. కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించకపో వడంతో మున్సిపల్ కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు పని భద్రత ఉపాధి కరువైపోయింది. ధరలను నియంత్రిస్తామని వాగ్దానం చేసి బిజెపి ప్రభుత్వం హయంలోనే ధరలు కనీవినీ ఎరుగని రీతిలో 30 నుండి 55 శాతం వరకు పెరిగాయి. కార్మికుల్ని నియమిస్తే వారికి పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనాలు, ఇతర సౌకర్యాలు అమలు చేయాలని యూనియన్లు డిమాండ్ చేస్తాయనే ఆలోచనతో నర్సరీలు, పార్కులు, ట్యాంక్ బండ్స్, వైకుంఠ ధామం, హౌజ్ కీపింగ్, తదితర పనుల్లో డైలీవేజ్ కార్మికుల్ని నియమిస్తూ వారికి అన్యాయం చేస్తున్నది. ఇవి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విధానాలలో భాగమే. ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులంతా 2024 ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది. కనీస వేతనం రూ.26,000/-లు మరియు పెన్షన్ రూ. 10,000/-లు అందరికీ చెల్లించాలి. 4 లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ బిల్లు-2022ను రద్దు చేయాలి. ప్రభుత్వరంగ సంస్థల వాటాలు అమ్మడం, ప్రైవేటుపరం చేయడం ఆపాలి. కాంట్రాక్ట్ విధానం రద్దుచేసి, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టాలి. ఆహార వస్తువులు, నిత్యావసరాలపై జీఎస్టీని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని గణనీయంగా తగ్గించాలి. ప్రజా పంపిణీ వ్యవస్థ (సిడిఎస్) విస్తరింపచేయాలి. 14 ముఖ్యమైన వస్తువులు చేర్చి దాని పరిధిని విస్తరించాలని' డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూపతి చంద్రశేఖర్, సూర రవి, కృష్ణ, రమణారెడ్డి విక్రమ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్మికులతో సమావేశమైన మాట్లాడుతున్న రమేశ్‌బాబు.. వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రేపు గురుకులాల ప్రవేశ పరీక్ష

ఏర్పాట్లు పూర్తి : జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 11న(ఆదివారం) ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. పరీక్ష ఏర్పాట్లపై ఆయా పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్‌తో కామారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ శుక్రవారం సమీక్షించారు. జిల్లాలో 11 పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశామని, 3986 మంది విద్యార్థులు హాజరుకానున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్‌టికెట్లు వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు. విద్యార్థులు సకాలంలో అనగా 11వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు సంబంధిత పరీక్ష కేంద్రాలకు హాజరు కావాలని కోరారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు బ్లాక్, బ్లూ పెన్, హాల్‌టికెట్, ప్యాడ్ వెంట తెచ్చుకోవాలని తెలిపారు. సమావేశంలో ప్రిన్సిపాల్స్ నరసింహారెడ్డి, రాధికరెడ్డి, పరీక్షల విభాగం అధికారులు పాల్గొన్నారు.

వాస్తు బాలేదంటగా..!

- రూరల్ క్యాంప్ కార్యాలయానికి రెండు నెలలుగా తాళం
- గెలిచినప్పటి నుండి అడుగుపెట్టని రూరల్ ఎమ్మెల్యే
- తాళం తీసేదెన్నడో..?



రూరల్ క్యాంప్ కార్యాలయానికి వేసి ఉన్న తాళం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎమ్మెల్యేలు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజ కవర్గం లోని ప్రధాన కేంద్రాలలో గత ప్రభుత్వం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాలు నిర్మించింది. ఆ కార్యాల యాలలోనే ఎమ్మెల్యేలు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సి ఉంది. అయితే రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సుమారు 60 రోజులుగా తాళం వేసే దర్శనమిస్తుంది. వివిధ పనుల నిమిత్తం కార్యాల యానికి రూరల్ నియోజకవర్గ ప్రజలు వస్తుండగా.. తాళం వేసే కనిపిస్తుండటంతో నిరాశగా తిరిగివెళ్లిపో తున్నారు.

వాస్తు సరిగ్గాలేదా..?

అయితే ఇక్కడ భవనానికి వాస్తు సరిగా లేదని, లేకుంటే ఈ భవనం కలిసి రాదని, ఇక్కడికి వస్తే ఇబ్బందులు ఏర్పడతాయని పుకార్లు నడుస్తున్నాయి. అందుకే ఎమ్మెల్యే రావడం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ భవనాన్ని వదిలో ఎమ్మెల్యే.. మరో చోట అందుబాటులో ఉంటున్నారని, అక్కడే క్యాంప్ కార్యాలయంలా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు చర్చించుకుంటున్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి ప్రజలకు ఉపయోగకరంగా ఉండాల్సిన భవనం.. వాస్తు, కలిసి రాదు తదితర కారణాలు చూపి తాళం వేసి ఉంచడం సరికాదని స్థానికులు పేర్కొంటున్నారు. మూఢనమ్మకాలను పటాపంచలు చేస్తూ రూరల్ ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయాన్ని వినియోగంలోకి తీసుకురావాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

మానసికంగా టార్చర్ చేస్తున్నారు..

- కేజీబీవీ ప్రిన్సిపాల్ వల్లే ఆస్పత్రి పాలైనట్టు వ్యాయమ ఉపాధ్యాయురాలి వాట్సప్‌పోస్ట్ వైరల్

నవతెలంగాణ-దోమకొండ

'కేజీబీవీ ప్రిన్సిపల్ మమతా.. నన్ను మానసికంగా టార్చర్ చేస్తున్నారు. నాతో పిల్లలను, స్టాఫ్‌ను మాట్లాడనివ్వడం లేదు. కూర్చుంటే కూర్చొనివ్వరు. వాళ్లు డ్యూటీ సరిగ్గా చేయరు. నన్ను మాత్రం టార్చర్ పెడుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు' అంటూ ఆస్పత్రి పాలైన కేజీబీవీ వ్యాయమ ఉపాధ్యాయులు వాణి తన వాట్సప్ స్టేటస్‌లో చర్యలు తీసుకోవాలని పెట్టిన పోస్ట్ మండలంలో వైరల్ అవుతున్నాయి. మండలంలోని సీతారాంపల్లి గ్రామంలోని కేజీబీవీ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ మమతాపై పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. బాధితురాలు పీటి వీణ తెలిపిన వివరాల ప్రకారం.. దోమకొండ మండలం లోని సీతారాం పల్లి గ్రామం లోని కస్తూర్బ గాంధీ బాలికల పాఠశాలలోని రెండు ఏళ్ల క్రితం విద్యార్థినిలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రిన్సిపాల్ మమతను కోరడంతో అప్పటి నుంచి కక్ష పెట్టుకొని వేధిస్తున్నట్టు వాపోయారు. ఎప్పటిలా గానే సోమవారం రోజు పాఠశాలకు విధులకు వెళ్లగా మధ్యాహ్నం సమయంలో ప్రిన్సిపాల్ మమత తనపై కక్ష పెట్టుకొని దురుసుగా మాట్లాడి ఇష్టం వచ్చినట్లు తిట్టి గొడవ చేయడంతో నాకు ఒక్కసారి హై బిపి కావడం తో పాఠశాలలో కింద పడి పోవడంతో తోటి ఉపాధ్యాయులు ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు. తన ఇబ్బందులు పడడంతో అధికారులు ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ నాఫోన్ వాట్సాప్ స్టేటస్ లో నా సమస్య ను పోస్ట్ చేస్తానని తెలిపారు.

కిడ్నాపర్‌లు అంటూ కలకలం

- నవీపేట్‌లో ఇటుకబట్టి కార్మికులను చితకబాదిన స్థానికులు
- అపోహలు నమ్మొద్దు అంటూ పోలీసుల హితవు

నవతెలంగాణ-నవీపేట్/బోధన్

మండల కేంద్రంలో ఓ వ్యాపారి కూతుర్ని కిడ్నాప్ కు యత్నించారనే ఘటన వీడియో శుక్రవారం కలకలం రేపింది. మండల కేంద్రంలో శుక్రవారం వారంతపు సంత కావడంతో 12 ఏళ్ల బాలిక తల్లితో కలిసి సంతకు వెళుతున్న సమయంలో వెనుక నుండి ఓ వ్యక్తి మెడపై చేయి వేయడంతో బాలిక స్పృహ కోల్పోయిందని తల్లి కేకలు వేయడంతో అక్కడున్న వారు ముగ్గురుని పట్టుకొని దేహశుద్ధి చేశారు. సమాచారం మేరకు ఎస్సై యాదగిరి గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి ముగ్గురిని అదుపులో తీసుకొని ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేశారు.



నవీపేట్‌లో ఇటుకబట్టీ కార్మికులను బాధుతున్న స్థానికులు

ఇటుక బట్టి కార్మికులుగా గుర్తింపు..

మండలంలోని మహంతం గ్రామ శివారులో వెంకటరమణ రెడ్డి ఇటుక బట్టీలో ఆదిలాబాద్ కు చెందిన ముగ్గురు కార్మికులు శుక్రవారం వారంతపు సంత కావడంతో మండల కేంద్రానికి వచ్చి మద్యం సేవించి కార్మికులు గొడవ పడుతుండగా బాలికపై చేయి పడిందని తెలిపారు. కిడ్నాప్ అపోహలను నమ్మి భయాందోళనకు గురి కావద్దని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై యాదగిరి గౌడ్ ఈ సందర్భంగా తెలిపారు.



సాలూరలో

సాలూరలో అనుమనస్పదంగా తిరుగుతున్న వ్యక్తి పట్టివేత

బోధన్ : సాలూర మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో అనుమాన స్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని పట్టుకొని గ్రామస్తులు నిలదీయగా పొంతనలేని సమాధానం చెప్పడంతో స్తంభానికి బంధించారు. సమాచారం అందుకున్న బోధన రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అనుమానస్పద వ్యక్తిని అదుపులో తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ మధ్యకాలంలో కిడ్నాపర్లు పిల్లలను అపహరిస్తుండడంతో అదే అనుమానంతో కిడ్నాపర్ అనే అనుమానంతో గ్రామస్తులు ఆ వ్యక్తిని బంధించినట్లు పలువురు పేర్కొన్నారు.

'ఎర్రజొన్న'కు పూర్తి స్థాయి ధర చెల్లించాలి

- సీడ్ కంపెనీల ప్రతినిధులతో సమావేశంలో కలెక్టర్
- క్వింటాకు రూ. 3500 లకు తగ్గకుండా ధర చెల్లిస్తామని ట్రేడర్ల హామీ
- 'ఒప్పంద ధర దక్కేనా' అంటూ నవతెలంగాణలో కథనం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎర్రజొన్న కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ రేటుకు అనుగుణంగా ధరను చెల్లిస్తూ పంటను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీడ్ కంపెనీల ప్రతినిధులకు సూచించారు. ఎర్రజొన్న దిగుబడులు చేతికందుతున్న నేపథ్యంలో శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డితో కలిసి కలెక్టర్ వ్యవసాయ అధికారులు, విత్తన వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఒప్పంద ధర దక్కుతుందా.. లేదా? శీర్షికతో ఎర్రజొన్న రైతుల ఇక్కట్లపై నవతెలంగాణ శుక్రవారం కథనం ప్రచురించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ మీటింగ్ నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులతో కుదుర్చుకున్న బైబ్యాక్ ఒప్పందానికి కట్టుబడి కొనుగోళ్లు జరగాలని, ఒకవేళ రైతులు బయట మార్కెట్లో ఎక్కువ ధరకు ఇతర ట్రేడర్లకు పంట అమ్ముకోవాలని భావిస్తే వారికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుత సీజన్ లో ఎర్రజొన్న సాగు చేసిన విస్తీర్ణం, పంట దిగుబడులు, రైతులతో ఆయా కంపెనీల వ్యాపారులు కుదుర్చుకున్న ఒప్పందం, స్వేచ్ఛ విపణిలో ఎర్రజొన్న పంటకు లభిస్తున్న ధర, మార్కెట్ డిమాండ్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. రైతుల నుండి సేకరించిన ఎర్రజొన్న పంటను ఢిల్లీ, పంజాబ్, హర్యానా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తామని, అక్కడ ఎర్రజొన్నను పశువులకు దాణాగా వినియోగిస్తారని సీడ్ కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈసారి పంటకు మార్కెట్‌లో ఆశించిన రీతిలోనే ధర పలుకుతోందని తెలిపారు. పంట వెరైటీలను బట్టి క్వింటాకు రూ. 3500 నుండి 4300 వరకు ధర లభిస్తుండగా, తాము కూడా రైతులతో అదేరీతిలో బైబ్యాక్ ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు తెలిపారు. ఇప్పుడిప్పుడే పంట కోతలు ప్రారంభం అయ్యాయని, మరో పక్షం రోజుల తరువాత పెద్ద ఎత్తున దిగుబడులు చేతికందు తాయని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులకు తావులేకుండా గతేడాది తరహాలోనే ఈసారి కూడా రైతుల నుండి మద్దతు ధరకే ఎర్ర జొన్న పంటను సేకరిస్తామని, సీజన్ చివరి దశ వరకు కూడా క్వింటాకు కనీస మద్దతు ధరగా రూ. 3500 వరకు చెల్లిస్తామని ట్రేడర్లు స్పష్టమైన హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఏ.ఓలు, ఏ.ఈ.ఓలను అప్రమత్తం చేసి ఎర్రజొన్న క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలన జరిపించాలని, ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే తమ దృష్టికి తేవాలని సూచించారు. ఎక్కడ కూడా వ్యాపారులు కూడబలుక్కుని ధర తగ్గించారనే ఫిర్యాదులు రాకూడదని, మార్కెట్ డిమాండ్‌ను అనుసరిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో ట్రేడర్లు ధర చెల్లింస్తున్నారా లేదా అన్నది పరిశీలించాలని అధికారులకు హితవు పలికారు. ఎవరైనా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి రైతులను మోసగించే చర్యలకు పాల్పడితే జిల్లా యంత్రాంగం ఉపేక్షించబోదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి సమస్యలకు తావులేకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్, ఏ.డీ.ఏలు, ఏ.ఓలు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

డీఆర్‌డీఏ ఏపీడీ ఆత్మహత్య

- ఆరోగ్యం బాలేదని విధుల్లో నుంచి వచ్చి ఉరేసుకున్న సంజీవ్‌రావు
- ఎంపీడీవో నుంచి ఏపీడీగా ఇటీవల ప్రమోషన్

నవతెలంగాణ-నిజామాబాద్‌రూరల్/కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా డీఆర్డీఏ శాఖలో ఏపీడీగా విధులు నిర్వహిస్తున్న సంజీవరావు (55) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పాడ్డాడ. నిజామాబాద్ నగరంలోని ఆర్మూర్ రోడ్ లోని మారుతీనగర్‌లో తన ఇంట్లోనే శుక్రవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. సంజీవరావు శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లోని డీఆర్డీఏ కార్యాలయానికి వెళ్లి విధులు నిర్వహించి ఇంటికి వచ్చి ఆత్మ హత్యకు పాల్పడడం కలకలం రేపింది. అందరితో మంచిగా కలిసిమెలిసి ఉండే సంజీవరావు నిజామాబాద్ జిల్లా అధికారులందరికీ సుపరిచితుడు. కానీ ఇలా చేసుకోవడం బాధాకరమని ఉద్యోగులు అంటున్నారు. అనారోగ్యంగా ఉందని ఇంటికి వెళ్తున్నానని చెప్పి వెళ్లిన సంజీవరావు తిరిగి రాకపోవడంతో సంబంధిత శాఖకు చెందిన డ్రైవర్ ఇంటికి వెళ్లి పరిశీలించగా ఘటన వెలుగు జూసింది.

నిజామాబాద్ జిల్లాలో ఎంపీడీఓ గా సంజీవరావు అందరికీ సుపరిచితులు. అందరితో కలుపుగోలుగా ఉండే ఆయన ఆత్మహత్యను తోటి ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల పదోన్నతి పొందిన తర్వాత డీఆర్డీఏ కార్యాలయంలో చేరిన సంజీవరావుకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. ఈ మేరకు నిజామాబాద్ రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.



డీఆర్‌డీఏ ఏపీడీ సంజీవ్‌రావు(ఫైల్)

ఆరు రోజుల్లో పెళ్లి.. అంతలోనే విషాదం

- కాబోయే వరుడు ఉరేసుకొని ఆత్మహత్య

నవతెలంగాణ-నసురుల్లాబాద్

ఆరు రోజుల్లో ఇంట్లో పెళ్లి. పెళ్లి కోసం అన్ని ఏర్పాట్లు చకాచకా చేస్తున్నారు. బంధువుల రాకతో ఇల్లు కళకళలాడుతోంది. అంతలోనే ఆ ఇంట్లో విషాదకర చోటుచేసుకుంది. కాబోయే వరుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన నసురుల్లాబాద్ మండల కేంద్ర శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. నసురుల్లాబాద్ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన మాడవత్ శ్రీకాంత్ (24)కు నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని ఓ తండాకు చెందిన ఓ యువతితో ఇటీవల పెళ్లి నిశ్చయం అయింది. ఈ నెల 16న పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇంతలోనే పెండ్లి కొడుకు తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సోదరుడికి తన మిత్రులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. దీనితో ఆత్మహత్య చేసుకోవద్దని ఎంత బతిమిలాడినా వినకుండా అడవి ప్రాంతంలో చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఘటన చూసిన కుటుంబీకులు నిశ్చేష్టులయ్యారు. అప్పటివరకు సంతోషంతో గడిపిన ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఇష్టం లేని పెండ్లి చేస్తున్నారనే కారణంతో ఆత్మహత్యకు పాల్పడినట్టు స్థానికులు పేర్కొంటున్నారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ లావణ్య తెలిపారు.



ఆత్మహత్యకు పాల్పడ్డ శ్రీకాంత్

పిఆర్‌టీయూ ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ-పోతంగల్

పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు సూదంవెంకటేష్ రక్తదానం చేశారు. శుక్రవారం నిజామాబాద్‌లోని పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర గౌడ్, రచ్చ మురళి, అంబెల్లి శంకర్, మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రక్తదానం నిర్వహిస్తున్న దృశ్యం

నేడు ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో దంత, కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈ నెల 10న శనివారం ఆక్స్‌ఫర్డ్ పాఠశాల జీఆర్‌ఎం సొసైటీ, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ఆధ్వర్యంలో ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు పాఠశాల యాజమాన్యం మామిడాల మోహన్ శుక్రవారం తెలిపారు. డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, డాక్టర్ అలేఖ్య (తెలంగాణ మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల మున్సిపల్ కాంప్లెక్స్ ఖలీల్ వాడి) దంత సమస్యలకు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. డాక్టర్ ప్రజ్ఞా వల్లూరు (అయ్యప్ప కంటి ఆసుపత్రి, పోచమ్మ గుడి రోడ్డు, అంగడి బజార్) కంటికి పరీక్షలు చేస్తారని తెలిపారు. ట్రీట్మెంట్ అవసరమైతే ప్రత్యేక రాయితీతో వారి హాస్పిటల్‌లో ట్రీట్మెంట్ చేస్తారని పేర్కొన్నారు. మీ ఇంట్లో చిన్న, పెద్ద, ఎవరికీ సమస్య ఉన్నా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

13న రైతు సదస్సును విజయవంతం చెయ్యండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చెరుకు ఉత్పత్తిదారుల సంఘం, రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పి ఒ), ఎఐకెఎంఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పృథ్వీరాజ్ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. అనంతరం యఫ్‌పిఒ ఛైర్మన్లు ఆర్ పృథ్వీరాజ్, వేల్పూర్ భూమయ్య, మచ్చర్ల నాగయ్య, డి. సాయిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫల మవుతోందన్నారు. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీలు అందించడంలో ప్రభుత్వాలు తమ బాధ్యత నుండి తప్పించుకుంటున్నాయని తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధర లేక, పెట్టిన పెట్టుబడులు రాక వ్యవసాయ రంగం సంక్షోభంలో నెట్టబడుతుంది. రైతుల్ని రక్షించుకుందాం - వ్యవసాయాన్ని కాపాడుకుందాంమనే నినాదంతో ఈనెల 13న రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతు సదస్సును నిర్వహిస్తున్నట్టు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మధ్యాహ్నం 12 గంటలకు సదస్సు ఉంటుందని తెలిపారు.

తప్పుల సవరణ

నవతెలంగాణ-రెంజల్

ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి తప్పులను గ్రామ కార్యదర్శులు నవీన్, సతీష్ చంద్రలు సరి చేయడంలో నిమగ్నమయ్యారు. విద్యుత్తు సర్వీస్ నెంబర్‌తో పాటు, గ్యాస్ ఏజెన్సీల సరి చేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలలో తప్పులున్న ప్రతి ఒక్కరికి తమ ఫోన్లలో మెజేజ్‌లు వస్తాయని, మెసేజ్‌లు వచ్చిన వారు మాత్రమే గ్రామపంచాయతీకి విచ్చేసి తప్పులను సరి చేయించుకోవాలని వారు సూచించారు. వారి వెంట కారోబార్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

19 ఏండ్ల లోపు వారందరికీ

ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-రెంజల్

ఈనెల 20న నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై డాక్టర్ వినయ్‌కుమార్ అవగాహన కల్పించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలకు, వైద్య సిబ్బందితో అవగాహన కల్పించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతోపాటు, అంగన్వాడీ చిన్నారులందరికీ ఆల్బెండజోల్ మాత్రలను అందించాలని ఆయన పేర్కొన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాలలోపు గల చిన్నారులందరికీ ఈ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల మధ్య వయసు గల వారికి సగం మాత్ర, మూడు నుంచి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ ఒక మాత్ర చొప్పున పంపిణీ చేయాలని ఆయన సూచించారు. మండలంలో 19 సంవత్సరాల వయస్సు గల వారు బాలురు 5282, బాలికలు 4691, ఉన్నారని, వారందరికీ ఈ మాత్రలను పంపిణీ చేయాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆరోగ్య విస్తేనా అధికారులు కరిపే రవీందర్, చింతల శ్రావణ్ కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రమీల రాణి, ప్రదానోపాధ్యాయులు ఆంజనేయులు, గణేష్ రావు, ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ వినయ్‌కుమార్


వినతి పత్రం అందజేస్తున్న పెన్షనర్స్

పెన్షనర్ల ఆదాయపు పన్ను లెక్కల్లోని

అవకతవకలు సరిదిద్దాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేంద్ర ప్రభుత్వం ఆదాయపుపన్ను పరిధిని 7 లక్షల వరకు, స్టాండర్డ్ డిడక్షన్ 50వేలు కలిపి ఏడున్నర లక్షల వరకు మినహాయింపు ఇచాచరన్నారు. సెక్షన్ 87 ఏ ప్రకారం.. 25వేల రిబేట్ కూడా ఇచ్చారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిజామాబాద్ జిల్లా ట్రెజరరీ అధికారులు పెన్షనర్స్ ట్యాక్స్ స్టేట్మెంట్లో ఏడున్నర లక్షలు అంతకంటే తక్కువ పెన్షన్ పొందే వారికి కూడా ఆదాయపు పన్ను చెల్లించాలని ఆదేశాలు ఇవ్వడంతో పెన్షనర్లు బ్యాంకుల చుట్టూ, అధికారుల చుట్టూ తిరుగుతూ మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజాంబాద్ జిల్లా శాఖ ఆరోపించింది. ఈ మేరకు శుక్రవారం సంఘ ప్రతినిధి బృందం ట్రెజరరీ డిప్యూటీ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. దీనితోపాటుగా పుట్టినరోజు వివరాలు లేని ఫ్యామిలీ పెన్షనర్లకు అందుబాటులో ఉన్న ఆధార పత్రాలను గమనంలోకి తీసుకుని క్వాంటం ఆఫ్ పెన్షన్ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఆదాయపు పన్నుకు సంబంధించిన సమాచారాన్ని పెన్షనర్లు ఈనెల 22 వరకు ఇచ్చేందుకు అనుమతించినట్లు జిల్లా అధ్యక్షులు కే.రామ్మోహన్‌రావు, డివిజన్ అధ్యక్షుడు సిర్ప హనుమాన్లు, కోశాధికారి ఈవియల్ నారాయణ, కార్యదర్శి అందే సాయిలు, జిల్లా నాయకులు లావు వీరయ్య, లక్ష్మీనారాయణ ప్రభురావు, ఎస్‌టిఓ జగదీష్ ఇతర అధికారులు చర్చల్లో పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

జయప్రదం చేయండి


నిజామాబాద్‌సిటీ :పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్ భవన్, కోటగల్లిలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.ముత్తెన్న, ఎం.సుధాకర్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగే భారీ ర్యాలీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం తొమ్మిదిన్నర ఏండ్లుగా దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి చేసిన మేలేమీ లేదన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులను కూడా కాలరాస్తూ 04 కార్మిక వ్యతిరేక కోడ్ లను తీసుకువచ్చిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించిందన్నారు. మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జ్ షీట్ ప్రకటిద్దామన్నారు. 16న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందన్నారు. ఇందులో జిల్లాలోని కార్మికులు, రైతులు, రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు టి.విఠల్, డి.కిరణ్, డి. గంగాధర్, నజీర్, శివకుమార్, గోపి, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

సిరికొండ: కేంద్ర కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా పిబ్రవరి16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో గ్రామీణ భారత్ బంద్ పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నేడు కార్పొరేట్లకు కొమ్ముకాస్తు పేదప్రజల్ని నిలువునా దోపిడీకి గురి చేస్తుందన్నారు. ఇంకోవైపు మతతత్వ రాజకీయాలతో ప్రజల మత విద్వేషాల్ని రెచ్చగొడుతుందని అన్నారు. దేశంలో సర్వం సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతు ఊడిగం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు ప్రధాని మోడీ అప్పగిస్తు గులాం గిరిచేస్తుందన్నారు. మండలంలోని అన్నీ వర్గాల ప్రజలు "దేశవ్యాప్త కార్మికుల సమ్మె-గ్రామీణ బంద్' ను విజవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు అనీస్, సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ (ప్రజాపంథా) ఆర్మూర్ డివిజన్ కమిటీ సభ్యులు దామోదర్, బాబన్న సాయరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

బిజీబిజీగా అధికారులు

- మొన్నటివరకు ప్రజా పాలన
- ఇప్పుడు విద్యుత్తు, సిలిండర్ నమోదు

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా పనుల్లో భాగంగా మొన్నటి వరకు ప్రజల నుంచి ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. అంతలోనే సర్పంచుల పదవి కాలం ముగియటంతో ప్రత్యేక పాలన కొనసాగుతున్న విషయం తెలిసిందే.

అధికారులకు, సిబ్బందికి చేతినిండా పనే..

అప్పుడు ఇప్పుడు అని తేడా లేకుండా ప్రభుత్వ అధికారులకు, సిబ్బందికి ప్రభుత్వం చేతినిండా పని పెట్టింది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారి నుంచి తప్పిపోయిన మిగిలి ఉన్న పనులను మళ్లీ మొదలు పెట్టారు. పారిశుధ్య పనులు నాలుగు రోజుల పాటు కొనసాగాలని ఉన్నప్పటికీ మరోవైపు అధికారులకు ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా వచ్చిన వాటిలో మార్పులు చేర్పులపై ఇతర పత్రాలు స్వీకరించడం మరో పని అదనంగా కల్పించింది. ఒకవైపు విద్యుత్తు సంబంధించిన లబ్ధిదారులు డాటా ఎంట్రీ కోసం గ్రామంలోని లైన్మెన్ వద్ద క్యూ కడుతున్నారు. మరోచోట గ్యాస్ సిలిండర్ సబ్సిడీని పొందాలంటే అందుకు సంబంధించిన ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, మొబైల్ నంబర్ ఇలా ప్రజల నుంచి ప్రతి ఒక్కటి సేకరించి మొబైల్ డాటాలో ఎంట్రీ చేయడంలో అధికారులు నిమగ్నం అయ్యారు. ప్రత్యేక అధికారులు పర్యవేక్షణలో బిజీబిజీగా ఉంటున్నారు. వర్ని మండలానికి సంబంధించిన గ్యాస్ సిలిండర్ల డాటా ఎంట్రీకి 3311 దరఖాస్తులు ఉన్నాయని, వాటిని సంబంధిత లబ్ధిదారుల నుంచి జిరాక్స్ పత్రాలు సేకరిస్తున్నామని ఎంపీఓ చందర్ తెలిపారు.


ప్రజాపాలన దరఖాస్తులలో తప్పులను సరిచేస్తున్న అధికారులు

గృహజ్యోతి అమలుకు

వివరాల సేకరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో శుక్రవారం గృహజ్యోతి లబ్ధిదారుల పరిశీలనలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల వివోఏలు ఇంటింటికి వెళ్లి సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఇదివరకే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను ఇంటింటికి వెళ్లి సరి చూశారు. గ్రామంలో గృహ జ్యోతి పథకానికి అర్హులను గుర్తించేందుకు నిర్వహిస్తున్న లబ్ధిదారుల పరిశీలన సర్వేను సెర్ప్ ఏపిఎం కుంట గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ కుంట గంగారెడ్డి మాట్లాడుతూ.. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో లబ్ధిదారుల పరిశీలన సర్వే కొనసాగుతుందన్నారు. సర్వే సిబ్బంది లబ్ధిదారుల వివరాలను తప్పులు లేకుండా, సమగ్రంగా పరిశీలించాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ సర్వేలో పాల్గొంటున్నట్లు తెలిపారు.


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు, కార్మికులు

దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఈనెల 16న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. భారతీయ న్యాయ సంహిత లో ప్రమాదకరమైన 106(1)(2) లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు డిమాండ్ చేశారు. కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కటారి రాములు మాట్లా డుతూ.. రవాణారంగ కార్మికులం దరూ 2024 పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో సవరణను రద్దు చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నట్టు తెలిపారు. కొత్త చట్టంలో సెక్షన్ 106 (1),(2)గా మార్చబడిన బిఎన్ఎస్ సెక్షన్ 106(1) ప్రకారం 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష జరిమానా కూడా విధించబడుతుం దన్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల మనిషి చనిపోతే రెండేళ్ల జైలు శిక్ష, జరిమానా, సెక్షన్ 106(2) ప్రకారం ఎవరైనా అతివేగంగా, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం వల్ల చనిపోయి, డ్రైవర్లు పోలీసులకు లేదా మేజిస్ట్రేట్ (హిట్ అండ్ రన్)కి నివేదించకుండా తప్పించుకుంటే, 10 సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించబడుతుందని చట్టంలో పేర్కొందని తెలిపారు. కార్యక్రమం లో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కటారి రాములు యూనియన్ జిల్లా నాయకులు కృష్ణ అబ్దుల్ ముజీబ్ సిహెచ్ పండరి ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మాపూర్‌లో శ్రమదానం


చెత్తను శుభ్రం చేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో శుక్రవారం పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా ఫ్రైడే, డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ యువకులు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ వీధులలో చెత్త తొలగించి శ్రమదానం చేశారు. ప్రజలు తమ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలలో మురుగునీరును తొలగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శాంతా, అశ్విని పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రైన్ నుండి పడి ఒకరు మృతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణంలో శుక్రవారం ఉదయం 7 గంటల కంటే ముందు ప్లాట్ ఫారం-2 మెయిన్ లైన్ ట్రాక్ గుర్తు తెలియని వ్యక్తి 35 నుండి 40 వరకు వయసు ట్రైన్ నుండి ప్రమాద వశాత్తు కింద పడి తల పగిలి చనిపోయాడని రైల్వే ఎస్సై సాయి రెడ్డి తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న రైల్వే ఎస్సై మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచినట్టు చెప్పారు. ఈ వ్యక్తిని గుర్తిస్తే రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి నిజామాబాద్ ఫోన్ నెంబర్ 8712658591 కు ఫోన్ చేయాలని తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు


విద్యార్థులకు బహుమతి అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ వారి సౌజన్యంతో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని గోవింద్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డిప్యూటీ ఎమ్మార్వో విజయ్ కాంత్, రోటరీ క్లబ్ అధ్యక్షులు పట్వారి గోపి కృష్ణ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ.. విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి డెంగీ లాంటి వ్యాధులను రాకుండా తోడ్పడాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపీ మాట్లాడుతూ.. పల్లెలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ విజయ సారథి, ఎంపీటీసీ రాజ్కుమార్, పంచాయతీ కార్యదర్శి సుకన్య, ప్రధానోపాధ్యాయులు ఇందిర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులను

క్షుణంగా పరిశీలించండి

- ఎంపీడీవో గోపాలకృష్ణ

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా మొట్టమొదటి సారిగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేసిందని ఎంపీడీవో గోపాలకృష్ణ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం చేపట్టిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహాలక్ష్మి, గృహలక్ష్మి, ఉచిత విద్యుత్, మరో మూడు పథకాలకోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారని చెప్పారు. గ్రామ పంచాయతీల వారీగా ప్రజాపాలన దరఖాస్తులు కంప్యూటరీకరణ ఆపరేటర్లతో ఆన్‌లైన్‌లో చేయించడం జరిగిందన్నారు. ఆన్‌లైన్‌లో కాపీలను, దరఖాస్తు పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ఏదైనా తప్పులు జరిగితే గ్రామపంచాయతీ కార్యదర్శులు ముందస్తుగా సరిచేయాలని అన్నారు. ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్ ఉన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో గోపాలకృష్ణ

గోదావరిలో స్నానాలు

నవతెలంగాణ-రెంజల్

కందకుర్తి, గోదావరి, త్రివేణి సంగమం భక్తులతో కిటకిట లాడింది. శుక్రవారం మాఘమా అమావాస్య రావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి స్నానాలను ఆచరించారు. గోదావరి లో ఉన్న రాతి శివాలయంతో పాటు పుష్కర ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లొంకలో స్నానాలు

సిరికొండ: మాఘమాసం సందర్భంగా లొంక రామేశ్వర స్వామి ఆలయ కోనేరులో భక్తులు శుక్రవారం స్నానాలు చేశారు. మండలానికి 8కిలోమీటర్ల దూరం అడవిలో వెలిసిన లొంక రామస్వామి ఆలయంలో ప్రతి ఏడాది మాఘమాసం అమావాస్య నాడు స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులకు ఆలయ కమిటీసభ్యులు అన్నదానం ఏర్పాటుచేశారు.

రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- ఏఐపీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్

నవతెలంగాణ-ఆర్మూర్

రైతులపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు అన్నింటిని వెంటనే రద్దు చేయాలని. మహిళా రైతులు, రైతు నాయకుల పై వారెంట్లు జారీ చేయడం సిగ్గుచేటని ఏఐపికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవనంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018లో ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ లీకేజీ వాటర్‌తో వల్ల నీటిపాలవుతున్న పంట చేలను కాపాడాలని విజ్ఞప్తి చేసిన రైతులపైన, పసుపు పంటకు గిట్టుబాటు ధరల కోసం, పసుపు బోర్డును ఏర్పాటు చేయాలని కోరిన రైతులపై రైతు నాయకులపై టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళా రైతులు అని చూడకుండా అక్రమ కేసులు బనాయించిన టిఆర్ఎస్ సర్కార్ మూల్యం చెల్లించుకుందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అట్టి అక్రమ కేసులు రద్దు చేస్తామని ప్రకటించిన మరిచిందన్నారు. టిఆర్ఎస్ పెట్టిన అక్రమ కేసులన్నింటినీ రద్దు చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన కూడా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ కేసులను తిరగదోడి వారెంట్లు జారీ చేయడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు. అక్రమ కేసులు అన్నింటిపై వెంటనే విచారణ జరిపి రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ పాసిస్ట్ పాలన కొనసాగించుకోవడం కోసం ఇటీవల సీనియర్ జర్నలిస్ట్ ఎన్ వేణుగోపాల్ వీక్షణం సంపాదకుడి ఇంటిపై సోదాలు చేసి భయభ్రాంతులకు గురి చేయడం అప్రజాస్వామిక వ్యవస్థకు అద్దం పట్టినట్టు లేదా అని ప్రశ్నించారు.కేంద్రం ఎన్ఐఏ లాంటి సంస్థలను అడ్డుపెట్టుకొని ఉపాలాంటి దుర్మార్గమైన కేసుల్ని ప్రయోగిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు మీరెత్తినట్లుగా వ్యవహరిం చడం సరికాదని ఆయన అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మేధావుల పై జర్నలిస్టులపై పెట్టిన ఉప కేసులు అన్నింటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రామకృష్ణ, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం సహాయ కార్యదర్శి పి దేవారం, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎం ముత్తన్న మాట్లాడారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్, జి కిషన్ పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు ఎం నరేందర్, రాజన్న ఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పసుపు పంట కోతపై ప్రయోగం


నవతెలంగాణ-ముప్కాల్

రాష్ట్ర అర్ధ గణాంక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పసుపు పంట కోత ప్రయోగం చేపట్టారు. రాష్ట్ర అర్ధ గణాంక శాఖ జాయింట్ డైరెక్టర్ జేడీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండలంలోని రెండు గ్రామాలను ఎంపిక చేసి పంట దిగుబడిని తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు కోట నర్సయ్య వ్యవసాయ భూమిలో పసుపు పంట ప్రయోగం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ప్రయోగాలను జీఎస్డీపీ పంట దిగుబడి అంచనాల కోసం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి డి. బాబురావు, ఉప గణాంక అధికారి గంగాధర్, ఏఎస్వో నరేష్, రైతులు తదితరులు ఉన్నారు.

సాంస్కృతిక కళా పోటీల్లో బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-ఏర్గట్ల

ఫిబ్రవరి 28న జరుపుకునే జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సాంస్కృతిక కళా పోటీలైన పాటలు, పెయింటింగ్, కవిత్వం, స్పీచ్‌లను ఉపాధ్యాయులు నిర్వహించారు. స్పీచ్ పోటీలో అస్నిహ భాను, పెయింటింగ్‌లో నిహారిక(ఏర్గట్ల)పాటల పోటీల్లో సాయి సిద్దార్థ గెలుపొందారని తెలిపారు. కవిత్వంలో ఎం.డి.రింశ (తడపాకల్) జిల్లా స్థాయికి ఎంపిక అయినట్టు కాంప్లెక్స్ హెచ్‌ఎం కృష్ణాచారి తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఆనంద్ రావ్, మండల సైన్స్ కన్వీనర్ రాజశేఖర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
కామారెడ్డి
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

ఉచిత విద్యుత్‌కు వివరాల నమోదు



నవతెలంగాణ-జుక్కల్
ఆరు గ్యారెంటీ పథకాల అమల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వినియోగించే కుటుంబాలకు ఉచిత విద్యుత్ అమలు కోసం వివరాల నమోదు జుక్కల్ మండలంలో కొనసాగుతోంది. హంగర్గ ఫీడర్ లైన్ మెన్ నాగప్పా అధ్వర్యంలో హంగర్గ, చండేగాం, పడంపల్లి,మాదాపూర్, గ్రామాలలో ఉచిత విద్యుత్ కోరకు అధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యుత్ తాజా బిల్లు సర్వీస్ నెం ఉన్నది, ఫోన్ నెంబర్లు , ప్రజాపాలన దరఖాస్తు చేసిన నెంబరు అందించాలని ఒక రోజు ముందుగానే గ్రామాలలో చాటింపు చేశారు. వివరాల నమోదు సుమారు 70 శాతం పూర్తి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఆయాగ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతల సమూహ సభ్యులను అభినందించిన కలెక్టర్



నవతెలంగాణ-కామారెడ్డి
కామారెడ్డి జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు జమీల్, సలహాదారులు వెంకటరమణ, గోవర్ధన్, శ్రీధర్‌గౌడ్‌ల సేవలను గుర్తించి కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ రాజన్నలు అభినందించారని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ.. 2007లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేశారని, ఇప్పటివరకు 18 వేలకు పైగా యూనిట్ల రక్తాన్ని సేకరించినట్టు తెలిపారు.



మాట్లాడుతున్న అధికారులు

మూడు ఎకరాల వరకు రైతుబంధు డబ్బులు రైతుల ఖాతాల్లో జమ

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-కామారెడ్డి
మూడు ఎకరాల వరకు భూమి ఉన్న రైతులకు వారి బ్యాంక్ ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేసినట్టు వ్యవసాయశాఖ జిల్లా అధికారి భాగ్యలక్ష్మి తెలిపారు. వ్యవసాయంపై స్థాయి సంఘ సమావేశం వైస్ చైర్మన్ జిల్లా పరిషత్ ప్రేమ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. రైతుబంధు పంపిణీపై వైస్ చైర్మన్ వ్యవసాయ శాఖ అధికారి ని ప్రశ్నించగా, 3 ఎకరాల వరకు ఉన్న వ్యవసాయదారులందరికీ రైతుబంధు పంపిణీ పూర్తి చేసినట్టు తెలిపారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా పీ ఎం అజయ్ పథకం కింద 28 యూనిట్ గాను 53 లక్షలు విలువతో మోటర్లు, విద్యుత్ సౌకర్యంతో సహెూ మంజూరు చేసినట్టు తెలిపారు. అంబేద్కర్ విదేశీ విద్య నిధి పథకం కింద, కామారెడ్డి జిల్లా ఎంతో 2023-24 సంవత్సరాలకు గాను ఇతర విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. 29 లక్షల 42 వేల రూపాయలు మంజూరు చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ 2023 - 24 విద్యా సంవత్సరంలో జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లా ఏర్పడిన నుండి 14 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు.
గొర్రెల పంపిణీలో భాగంగా మొదటి విడత కింద 10796 పంపిణీ అయ్యాయని, రెండో విడత కింద 2023 - 24 సంవత్సరాల కింద 582 యూనిట్లు పంపిణీ అయ్యాయని వివరించగా, వై చంద నగర్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో డిడి చెల్లించిన ప్రతి ఒకరికి గొర్రెలు పంపిణీ జరగాలని స్థాయి సంఘ సమావేశం నందు తీర్మానం చేశారు.

ఎంపీపీ, వైస్ ఎంపీపీ పై అవిశ్వాస తీర్మానం



తీర్మాణ పత్రం అందజేస్తున్న ఎంపీటీసీలు

నవతెలంగాణ-రామారెడ్డి
మండల ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై మండల ఎంపీటీసీలు శుక్రవారం అవిశ్వాస తీర్మానాన్ని కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. మండలంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీ తో పాటు ఎనిమిది మంది ఎంపీటీసీలు ఉండగా, ఏడుగురు ఎంపీటీసీలు అవిశ్వాస తీర్మానాన్ని ఆర్డీవోకు అందజేశారు. అందజేసిన వారిలో గిద్ద ఎంపిటిసి ప్రవీణ్ గౌడ్, రెడ్డిపేట్ ఎంపీటీసీ రాజా గౌడ్, అన్నారం ఎంపీటీసీ గడ్డం చంద్రకళ గంగారెడ్డి, సింగరాయపల్లి ఎంపీటీసీ సత్యాశీ చంద్రు నాయక్, ఉప్పల్ వాయి ఎంపీటీసీ ఉమాదేవి దత్తాద్రి, రామారెడ్డి 1 తుపాకుల రజిత రాజేందర్ గౌడ్, రామారెడ్డి 2 నూనె భాగ్యలక్ష్మి శ్యామ్ ఉన్నారు.

గృహ నిర్మాణంపై ఫిర్యాదు



వినతిపత్రం అందజేస్తున్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డి పేట
నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ పరిధిలోగల వేణుగోపాలస్వామి ఆలయం ఎదురుగా గృహ నిర్మాణం.. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తూ జీపీ సెక్రటరీ భూమేశ్వర్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పాత ఇంటి నిర్మాణం ప్రకారం నిర్మించకుండా ఆలయానికి వచ్చి దారిలో కాంపౌండ్ వాల్ నిర్మాణం మూడు ఫీట్లు అదనంగా రోడ్డులోకి జరిగి నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. నిర్మాణంపై విచారణ నిర్వహించి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు పేర్కొన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో భూమయ్య, ఫరీద్, డీజే సంతు, మాణిక్యం, బడిగె సాయిలు, మాణిక్ చౌదరి, లక్ష్మీకాంతం తదితరులు ఉన్నారు.



పరిశీలిస్తున్న అధికారులు

మరుగుదొడ్లను వినియోగించుకోవాలి

- లబ్దిదారులకు సూచించిన అధికారులు

నవతెలంగాణ-జుక్కల్
నిర్మించుకున్న మరుగుదొడ్లను వినియోగించుకోవాలని లబ్దిదారులకు అధికారులు సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో నరేశ్, ఎంపీవో యాదగిరి శుక్రవారం పర్యటించారు. జుక్కల్ మండల కేంద్రంలో ఎంపిడివో నరేష్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న ఉచిత రెండు వందల యూనిట్ల దరఖాస్తు ఫారాల స్వీకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఎంపివో యాదగిరి ఖండేభల్లూర్, కేమ్రాజ్ కల్లాలి జీపిలలో జీపి సెక్రటిలతో కలిసి మరుగుదొడ్డు నిర్మించుకున్న లబ్దిదారుల ఇంటికి వెళ్లి నిర్మించుకున్న మరుగుదొడ్లను ఖచ్చితంగా వాడుకలోకి తీసుకోరావాలని, బహిరంగ ప్రదేశాలు మల, మూత్ర విసర్జన చేయొద్దని సూచించారు. అదేవిధంగా ఉచిత రెండు వందల యూనిట్ల దరఖాస్తులను నమోదు పరిశీలించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల జీపి కార్యదర్శులప ఖండేబల్లూర్ శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో బకాయిలు

- మద్నూర్‌లో రూ.5.30 కోట్లు, డోంగ్లిలో 3.50 కోట్లు బకాయిలు





నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ ఉమ్మడి మండల పరిధిలో రెండు సింగిల్ విండోలు ఉన్నాయి. వీటి పరిధిలో దీర్ఘకాలిక రుణాల, బకాయిలు తొమ్మిది కోట్లు ఉన్నట్లు ఆయా సింగిల్ విండోలా అధికారుల నివేదికలను బట్టి తెలుస్తోంది. మద్నూర్ సింగిల్ విండో పరిధిలో రూ.5.30 కోట్లు, డోంగ్లి సింగిల్ విండో పరిధిలో రూ.3.50 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఈ రెండు సింగిల్ విండోల పరిధిలో ఏండ్ల తరబడి దీర్ఘకాలిక రుణాల, బకాయి డబ్బులు పెండింగ్‌లోనే ఉండటం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ విండోల పరిధిలో దీర్ఘకాలిక రుణాలు వాటి బకాయిలు వసూళ్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్టు సమాచారం. బకాయిల వసూళ్ల కోసం ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ద్వారా దీర్ఘకాలిక రుణాలు పొందిన వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తూ కోట్లాది రూపాయల బకాయిల వసూళ్ల కోసం సింగిల్ విండోలా అధికారులు కసరత్తులు ముమ్మరం చేశారు. మద్నూర్ సింగిల్ విండో పరిధిలో 145 మంది ఖాతాల్లో ఐదున్నర కోట్లు బకాయిలు ఉన్నాయి. అదేవిధంగా డోంగ్లి సింగల్ విండో పరిధిలో 70 మంది ఖాతాల్లో మూడున్నర కోట్లు బకాయిలు ఉన్నట్లు అధికారులు అంచనాలు తెలుపుతున్నాయి. రెండు సింగిల్ విండోల పరిధిలో తొమ్మిది కోట్ల బకాయిలు ఏళ్ల తరబడి మగ్గుతూనే ఉన్నాయి. ఇలాంటి పెండింగ్ బకాయిల వసూళ్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సింగిల్ విండో అధికారులకు ఆదేశాలు జారీ చేయడం ఏళ్ల తరబడి బకాయిలు పడ్డ కోట్లాది రూపాయల వసూళ్ల కోసం అధికారులు రుణాలు పొందిన వ్యక్తులకు నోటీసులు జారీ చేస్తూ పెండింగ్ బకాయిలు వసూలు చేస్తున్నారు. ఏళ్ల తరబడి కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించకపోతే సింగిల్విండోలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాయని ఇటీవల నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సమావేశంలో అధికారులకు ప్రశ్నిస్తూ సత్వరమే వసూళ్ల చేసేందుకు ప్రయత్నించాలని ఆదేశాలు జారీ చేశారు. బకాయిల వసూళ్ల కోసం ప్రతిరోజు సింగిల్ విండోలు అధికారులు ఆయా సింగిల్ విండోల పరిధిలోని గ్రామాలకు వెళ్లి నోటీసులు ఇస్తున్నారు. నోటీసు అందిన 15 రోజుల్లోగా దీర్ఘకాలిక రుణాలు చెల్లించకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని బకాయిదారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా మద్నూర్ ఉమ్మడి మండలంలో రెండు సింగిల్ విండోల పరిధిలో 215 మంది వద్ద తొమ్మిది కోట్ల రూపాయల బకాయిలు ఉండటం విశేషం.

ప్లాస్టిక్ వస్తువుల వాడకం క్యాన్సర్‌కు కారణం

- ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ర్యాలీ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ముప్కాల్
ప్లాస్టిక్ వస్తువుల వాడకంవల్ల కలిగే అనర్థాలపై శుక్రవారం మండల కేంద్రంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, లయన్స్ క్లబ్ సంయుక్తంగా కలిసి మండల కేంద్రంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల అభివృద్ధి కార్యాలయం నుంచి మొదలుకొని బైపాస్ రోడ్డు వరకు ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వి.జగన్నాథ్ చారి మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల క్యాన్సర్ బారినపడి మృతికి కారణమౌతుందని అన్నారు. కావున ప్లాస్టిక్ వస్తువులను నిషేధించడం ద్వారా క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చున్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధంపై వివరిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ముప్కాల్ ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి దామోదర్, తహశీల్దార్ వనజ రాణి, ఎస్సై భాస్కరా చారి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, ఆర్ఐ గంగారాం, పంచాయితీ సెక్రటరీ విజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు గంగారాం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ముస్కు రాజేశ్వర్, సభ్యులు సిద్ద రమేష్, జక్కుల రాము, కట్ట మహేష్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సన్మానిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

ఏదైనా సాధించేది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-కామారెడ్డి
ఏదైనా సాధించి చూయించేది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులేనని, వారిని తీర్చిదిద్దుతున్న ఉపాధాయుల సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఎంతో మంది మేధావులు, ప్రముఖులుగా గుర్తింపుపొందిన వారు ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులేనని చెప్పుటకు ఎంతో గర్వంగా ఉందన్నారు. పి.ఆర్.టి.యు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల పిఆర్‌టియు భవన్‌లో రెడ్‌క్రాస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏ రంగంలో రాణించాలన్నా చదువు అవసరమని తెలిపారు. నేడు ప్రభుత్వ పాఠశాలలు.. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్య అందిస్తున్నదన్నారు. మన పిల్లలను మనం తక్కువ అంచనా వేయరాదని, విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ ప్రణాళికాబద్ధంగా చదువు చెప్పాలని హితవు చెప్పారు. పిఆర్‌టియు సంఘం అనేక సామాజిక కార్యక్రమాలతో పాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ముందువరుసలో ఉందని తెలిపారు. 150 మంది ఉపాధ్యాయులు రక్తదానం చేయడంపట్ల వారిని అభినందించారు. ఈ సందర్భంగా అత్యధికంగా రక్తదానం చేసిన గోవర్ధన్, సుధారాణి, శ్రీధర్‌గౌడ్, జమీల్, వెంకట రమణలను సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ రాజు, పిఆర్‌టియు అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, కార్యదర్శి కుషాల్, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పీ సింధు శర్మ

బైక్‌లు చోరీకి పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఎస్పీ

నవతెలంగాణ-కామారెడ్డి
బైక్‌లు దొంగతనం చేస్తున్న ముగ్గురు నిందితులను కామారెడ్డి పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కామారెడ్డి జిల్లాలో గత కొద్ది రోజులుగా తమ ద్విచక్ర వాహనాలు దొంగతనానికి గురవుతున్నాయని పలు పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదులు అందడంతో వాహనాల తనిఖీలు చేపట్టగా.. ముగ్గురు దొంగలను కామారెడ్డి పోలీసులు పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిజాంసాగర్ ఎక్స్‌రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా బండిపై వచ్చిన ముగ్గురుని ఆపి బైక్‌కు సంబంధించిన కాగితాలను అడగగా అట్టి నేరస్థులు పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే పోలీసులు వారిని పట్టుకుని విచారించగా, మొత్తం 29 బైకులను దొంగలించామని ఒప్పుకున్నారన్నారు. కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో పలుచోట్ల దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని ఆమె తెలిపారు. నిజాంపూర్ శశాంక్, యారుగట్ల సందీప్, షేక్ అహ్మద్‌లు తాము దొంగతనం చేస్తున్నట్టు ఒప్పుకున్నారని, వీరిపై పాలు పోలీస్‌స్టేషన్‌లో బైక్ దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు. కామారెడ్డి జిల్లాలో 17 కేసులు ఉండగా, కామారెడ్డి టౌన్ పోలీస్‌స్టేషన్‌లో 12, బాన్సువాడ 4, నస్రుల్లాబాద్‌లో ఒక ఫిర్యాదు ఉన్నాయి. నిజామాబాద్ జిల్లాలో 10 కేసులు, నిజామాబాద్ రూరల్ 2, వేల్పూర్ 2, మోర్తాడ్‌లో ఒకటి, ఇందల్వాయి ఒకటి, నిజామాబాద్ నాలుగవ పోలీస్‌స్టేషన్‌లో రెండు, ఆర్మూర్ ఒకటి, కమ్మర్పల్లి ఒక కేసు నమోదు కాగా, నిర్మల్ జిల్లాలో రెండు కేసులు నమోదయాన్ని నిర్మల్‌లో ఒకటి, బైంసా కేసు నమోదు అయినట్లు తెలిపారు. వారు దొంగలించిన 29 బైక్ విలువ సుమారు రూ.45 లక్షల వరకు ఉంటుందని వీటిలో 12 బుల్లెట్ బండ్లు, 12 పల్సర్, ఒకటి యాక్టివా, ఒక గ్లామర్, ఒక హెచ్‌ఎఫ్ డీలక్స్, ఒక స్ప్లెండర్, ఒక టీవీఎస్ స్పోర్ట్ సిటీ బైక్‌లు ఉన్నట్టు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దుండగులను పట్టుకున్న పోలీసులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.
ఈ విలేకరుల సమావేశంలో కామారెడ్డి డిఎస్పి ప్రకాష్, పట్టణ సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భార్యతో గొడవపడి ఉరేసుకున్న వ్యక్తి

- సీపీఆర్ చేసి సకాలంలో ఆస్పత్రికి తరలించిన పోలీసులు

నవతెలంగాణ-పిట్లం
భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఓ వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకని వ్యక్తిని కాపాడి సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన పిట్ల మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల, స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన దండు లక్ష్మణ్ (35) భార్యతో గొడవపడి క్షణికావేశంలో ఉదయం ఇంట్లో ఉరి వేసుకున్నాడు.
స్థానికులు సమాచారమివ్వడంతో హుటాహుటిన హెడ్ కానిస్టేబుల్ సాయగౌడ్, పిసి బుచ్చయ్య చౌదరి ఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల సహాయంతో తలుపులు పగలగొట్టి బాధితుడిని రక్షించారు. స్థానిక హాస్పిటల్ కు తరలించి అతనికి సి ఆర్ పి చేయించిన అనంతరం బాన్సువాడ ఏరియా ఆస్పత్రి తరలించినట్లు వెల్లడించారు.

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కామారెడ్డి
కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ అధ్యక్షతన జిల్లా పరిషత్ ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నేడు (శనివారం) నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ సాయగౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరంలో 15వ ఆర్థిక సంఘం కింద కేటాయించిన నిధులతో వివిధ పనులు చేపట్టుటకు ఆర్థిక ప్రణాళికలు రూపొందించి ఆమోదించుటకు ఈ ప్రత్యేక సమావేశన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు సకాలంలో హాజరు కావలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-నాగిరెడ్డిపెట్
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో గల శ్రీ నిత్య ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో నేడు నాగ, సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త గంపల వెంకన్న శుక్రవారం తెలిపారు. ఉదయం 7 గంటల ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించనున్నట్టు తెలిపారు. 11 గంటల 45 నిమిషాలకు శ్రీ నాగ సరస్వతి విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వీరాంజనేయ భూదానం నిమిత్తం విరాళం

నవతెలంగాణ-పిట్లం
మండలంలోని పోతిరెడ్డిపల్లి వీరాంజనేయ దేవస్థానము భూదానము నిమిత్తం శుక్రవారం విరాళాలు అందజేసినట్లు ఆలయ అర్చకులు తేజ స్వామి తెలిపారు. నిజాంసాగర్ మండలం లోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన గంగారెడ్డి, గ్రామస్తులు పదివేలు , పెద్ద కొడపుగల్ గ్రామానికి చెందిన భీమ్ రెడ్డి , సంజీవరెడ్డిలు నాలుగు వేల 200 రూపాయలను విరాళముగా అందజేశారని తెలిపారు. కాగా నేడు అమావాస్య కావడంతో ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించినట్టు తెలిపారు. వికారాబాద్ కు చెందిన రాఘవరెడ్డి , స్వాతి దంపతులు హెూమం లో పాల్గొన్నారని వివరించారు. అనంతరం భక్తాదుల నిమిత్తం అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు.

రేపే గురుకులాల ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-సదాశివనగర్
తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు ఈ నెల 11వ తేదీన అన్ని రకాల గురుకుల పాఠశాలల్లో 2024-2025 విద్యాసంవత్సరానికి గాను 5 వ తరగతి లో చేరబోయే విద్యార్థుల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష కు ఇదివరకే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు హాల్ టికెట్లు కూడా వచ్చాయని, కావున విద్యార్థులు సకాలంలో అనగా 11వ తేదీ, ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు సంబంధిత పరీక్ష కేంద్రాలకు రావాల్సిందిగా ప్రిన్సిపల్ డాక్టర్. వి. రాధిక తెలిపారు.

మాసన్‌పల్లిలో వాటరింగ్ డే



మొక్కలకు నీరు పోస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నాగిరెడ్డి పెట్
మండలంలోని మాసన్‌పల్లి గ్రామంలో శుక్రవారం వాటరింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుభాష్ రెడ్డి కారోబార్ నరసింహులు నర్సరీలో గల మొక్కలకు నీరు పోశారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ శుక్రవారం మొక్కలకు నీరు పోసే కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

జూనియర్ కాలేజీ విద్యార్థులకు రక్త పరీక్షలు



విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-పిట్లం
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రథమ ,ద్వితీయ సంవత్సర విద్యార్థులకు హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద రెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ఎనీమియా ముక్త్ భారత్" కార్యక్రమంలో భాగంగా కార్యక్రమం చేపట్టి హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నవారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక , అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో పాటు ఆయా గ్రామాలలో కొనసాగుతున్న పారిశుద్ధ పనులను మండల స్థాయి అధికారులు శుక్రవారం పరిశీలించారు. మాల్ తుమ్మెద, చినుర్ గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను ఎంపీఓ శ్రీనివాస్ పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు సలహాలు చేశారు.

బంజరా మహా బోగ్ రోజు సెలవు ప్రకటించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా సెలవు ప్రకటించాలని నిజామాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు గోపాల్ సింగ్ నాయక్ విజ్ఞప్తి చేశారు. దేశంలోని కులాలకు, మతాలకు చెందిన వారి వారి పండుగలకు సెలవులు ఉన్నాయని, గిరిజనులకు మాత్రం ఒక్కరోజు సెలవు ఎందుకు ఇవ్వలేకపోతున్నారని పేర్కొన్నారు. ఎలక్షన్ల అప్పుడే బంజారాలు గుర్తుకు వస్తారా అని ప్రశ్నించారు. బంజారాలు మాత్రం ప్రత్యేక వేషధారణ, భాష సంస్కృతి సాంప్రదాయాలను కలిగి ఉన్నారని తెలిపారు బంజారా జాతి వారు 29 రాష్ట్రాల్లో బంజారాభాష మాట్లాడతారని వెల్లడించారు. దేశంలోని అన్ని తండాల్లో భవానీ మాత సేవాలాల్ మహారాజ్ ఆలయాల వద్ద పెద్ద ఎత్తున సంస్కృతి సాంప్రదాయాలతో మహాబోగ్ బంజారా పూజలు నిర్వహిస్తామని చెప్పారు. అందుకని ఆ ఒకరోజు సెలవుదినంగా ప్రభుత్వం ప్రకటించాలని గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు

దేశవ్యాప్త సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్



సమ్మెపోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎలక్ట్రిసిటీ కార్మికులు, నాయకులు

ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మె పోస్టర్ శుక్రవారం నలవాల నర్సయ్య ఆధ్వర్యంలో యూనియన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నిజామాబాద్‌నరంలోని వర్ని చౌరస్తాలో గల ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంవద్ద జరిగిన కార్యక్రమంలో నర్సయ్య మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టినట్టు తెలిపారు. ఎలక్ట్రిసిటీ కార్మికులందరూ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల ధర్నా వాయిదా

నవతెలంగాణ-వర్ని

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన ఉపాధి కూలీల ధర్నా అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్టు సంఘం మోస్రా మండల నాయకులు మల్లేష్ యాదవ్ శుక్రవారం తెలిపారు. ధర్నాను ఈ నెల 12 వ సోమవారంకు వాయిదా వేసినట్టు పేర్కొన్నారు. ఈ ధర్నాలో కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

గృహజ్యోతి లబ్దిదారుల వివరాలు సేకరణ

నవతెలంగాణ-నందిపేట్/మోపాల్

గృహ జ్యోతి పథకం లబ్దిదారుల వివరాలను విద్యుత్ అధికారులు శుక్రవారం సేకరించారు. వెల్మల్ గ్రామంలో ఎడిఈ అశోక్ కుమార్ ఆధార్, రేషన్ కార్డు ప్రజా పాలన దరఖాస్తు నెంబర్లను పథకానికి అనుసంధానం చేశారు. లైన్మెన్ కాంతయ్య, జూనియర్ లైనమెన్ ఈశ్వర్ సర్వేలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈ ఉత్తమ్

మోపాల్:మండలంలోని తానాకుర్ది గ్రామంలో శుక్రవారం ఎలక్ట్రిసిటీ డిఇ ఉత్తమ్ జాడే, ఏఈ బాబా శ్రీనివాస్‌తో కలిసి గృహలక్ష్మీ పథకంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందడానికి 6 గ్యారంటీ పథకాల కింద అప్లై చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారినుండి అప్లికేషన్లను తీసుకొని నమోదు చేసుకున్నారు. గ్రామస్తులు నారాయణరెడ్డి, జలంధర్ రెడ్డి, పాష, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల పరిశీలన

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలను అధికారులు గ్రామాల్లో శుక్రవారం నిర్వహించారు. మండలంలో ప్రజా పాలనలో వచ్చిన రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై అధికారులు సర్వే నిర్వహించారు. తొర్లికొండలో ఇన్చార్జి ఎంపీడీవో గ్యాస్ సిలిండర్ సర్వేను పరిశీలించారు.

సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గంగారాం



చైర్మన్ సన్మానిస్తున్న సభ్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి సొసైటీ వైస్ చైర్మన్‌గా కుమ్మరి చిన్న గంగారాం (సుద్ద పల్లి) శుక్రవారం ఇంచార్జీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గజవాడ జైపాల్ తన పదవికి రాజీనామా చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వైస్ చైర్మన్ ఇంచార్జీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డైరక్టర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. చైర్మన్ ఎన్నిక నిర్వహించాలని కోరుతూ సభ్యులు తీర్మానం చేశారు. తీర్మానం లేఖను డీసీవో కార్యాలయానికి పంపిస్తామని సీఈవో కిషన్ తెలిపారు. ఇంచార్జీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కుమ్మరి చిన్న గంగారాంను డైరక్టర్లు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరక్టర్లు బూస చిన్న నర్సింలు, బాలమల్ల సాయిలు, దాసరి రమేష్, రాంచందర్ గౌడ్ అంకం లత, తేనేటీ రాజమ్మ, లంబాని హరిచంద్, పడిగెల గంగారెడ్డి, ఏలేటీ సతీష్రెడ్డి, ఎడ్ల శాంసన్, సిబ్బంది ఓస సాయిలు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం అభినందనీయం

- ఎంవిఐ వెంకటస్వామి



మాట్లాడుతున్న ఎంవీఐ వెంకటస్వామి

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు చేర్చడం అభినందనీయమని ఎంవిఐ వెంకటస్వామి, ఎస్సై గంగాధర్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం డిపోలో భద్రత గురించి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథి రోడ్డు భద్రత గురించి ఆర్టీసీ ఉద్యోగస్తులందరికీ అవగాహన కల్పించారు. టీఎస్ఆర్‌టిసి డిపోలో ఎలాంటి యాక్సిడెంట్ జరగకుండా డ్రైవింగ్ చేసిన ముగ్గురు డ్రైవర్లకు సన్మానం చేశారు. నారాయణ, ముత్తన్న, శ్రీనివాస్‌ను సన్మానించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ అధ్యక్షత వహించారు. మెకానికల్ ఫోర్ మెన్, అసిస్టెంట్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సేఫ్టీ వార్డెన్ ఎస్‌వి.రెడ్డి, ఎస్‌డి పాల్గొన్నారు.

వర్సిటీ హాస్టల్ విద్యార్థినులకు అస్వస్థత

నవతెలంగాణ-డిచ్‌పల్లి



విద్యార్థులను ఆస్పత్రికి తరలిస్తున్న సిబ్బంది

తెలంగాణ యూనివర్సిటీ బాలికల వసతి గృహం విద్యార్థినులు ముగ్గురు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. హాస్టల్ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం జరుగుతున్న పీజీ సెమిస్టర్ పరీక్షలకు ఉదయం విద్యార్థులు హాజరయ్యారు. వారిలో ఒక విద్యార్థినికి ఫిట్స్ వచ్చింది. మరొక విద్యార్థి రాత్రి నుంచి ఆహారం తీసుకోకపోవడంతో కళ్లు తిరిగి కిందపడిపోయింది. గమనించిన సిబ్బంది వెంటనే వారిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించేందుకు సిద్ధమయ్యారు. అదే సమయంలో కీడ్నీ స్టోన్‌తో బాధపడుతున్న మరో విద్యార్థిని తాను కూడా ఆస్పత్రికి వెళతానని చెప్పగా ముగ్గురిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. అనంతరం వారి కుటుంబీకులకు సమాచారం అందించారు. వారు వచ్చి విద్యార్థినులను ఇళ్లకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలో ఎవరికైనా అనారోగ్యం వస్తే కనీసం ఆస్పత్రికి తీసుకెళ్లడానికి అంబులెన్స్ సౌకర్యం లేదని ఆరోపించారు. క్యాంపస్‌లో హెల్త్ సెంటర్ ఉన్నా వైద్యులు, సిబ్బంది లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికైనా వర్సిటీ ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆశా వర్కర్లకు

పెండింగ్ పారితోషికాలు తక్షణమే చెల్లించాలి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్
- సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాలో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, బకాయి వేతనాలను చెల్లించాలని శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ..జిల్లాలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు డిసెంబర్, జనవరి పారితోషికాలు ఇంకా రాలేదన్నారు.. పారితోషికాలు నెలల తరబడి రాకపోవడంతో కుటుంబ అవసరాల కోసం అప్పు చేసి బతకాల్సిన దుర్భర పరిస్థితి నెలకొందన్నారు. 18 సంవత్సరాల నుండి ఆశా వర్కర్లుగా పనిచేస్తున్నా కనీస వేతనం లేదని, ఫిక్సిడ్ వేతనం కూడా ప్రభుత్వం ఇంకా నిర్ణయం చేయలేదని తెలిపారు. పండుగల సందర్భంలో కూడా పారితోషికాలు సకాలంలో రాకపోతే ఎలా బతకాలని ఆశా వర్కర్లు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గతంలో సమ్మె సందర్భంగా ఆశా వర్కర్లకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. పారితోషికం లేని అభయ హస్తం, మహాలక్ష్మి తదితర అదనపు పనులు ఆశాలతో చేయించకూడదని అన్నారు. ఏఎన్సీ డెలివరీల పేరుతో టార్గెట్స్ పెట్టి ఆశాలను భయభ్రాంతులకు గురిచేస్తున్న విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. సమ్మె సందర్భంగా అక్టోబర్ 9న అధికారులు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకనుగుణంగా పారితోషికాలను రూ.18వేలకు పెంచి, ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలన్నారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్ సి ఏరియర్స్ వెంటనే చెల్లించాలి. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు వెయ్యి చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని అన్నారు. ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, అభయ హస్తం, మహాలక్ష్మి తదితర సంక్షేమ పథకాలన్నింటినీ ఆశాలకు వర్తింపచేయాలని తెలిపారు. ఏఎన్ఎం, జిఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజీ మార్కులు నిర్ణయం చేయాలని, మట్టి ఖర్చులు రూ.50వేలు చెల్లించాలని, టీబీ స్ఫుటమ్ డబ్బాలను ఆశాలతో మోపించే పనిని రద్దు చేయాలని అన్నారు. టిబి, లెప్రసీ తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, పని భారం తగ్గించాలని, జాబ్ చార్టును విడుదల చేయాలని, 32 రకాల రిజిష్టర్లను వెంటనే ప్రింట్ చేసి ప్రభుత్వం సప్లై చేయాలని తెలిపారు. క్వాలిటీతో కూడిన యూనిఫామ్స్ ఇవ్వాలని, ఆశాలకు ప్రసూతి సెలవుల ఉత్తర్వులు వెంటనే జారీ చేయాలని, ఆశాలకు జిల్లా పిహెచ్సి కేంద్రాలలో రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా నాయకులు సుకన్య, బాలమణి, రమ, స్వప్న, రేణుక, లావణ్య, లలిత, సాహిర భాను, సిహెచ్ నర్స, భాగ, విజయచ లలిత, రేణుక, రాధ, అనసూయ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలు ఆగదు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెటరవి



మాట్లాడుతున్న మండల అధ్యక్షులు సుంకెట రవి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఎక్కడ కూడా ప్రభుత్వ పథకాల అమలు ఆగదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రభుత్వ పథకాలైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, పెన్షన్లు, రైతుబంధు లాంటి పథకాలు ఆగిపోతాయని తప్పుడు ప్రచారం చేశారన్నారు. కానీ ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మంజూరు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వ హయంలోని పథకాలు గాని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న, చేయనున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు, రైతుబంధు, మహిళలకు రూ. 2500 పథకాలాన్ని తప్పనిసరిగా అమలు చేసి తీరుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు తప్పుడు ప్రచారాలతో ప్రజలను అయోమయానికి గురి చేయొద్దని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిప్పిరెడ్డి శ్రీనివాస్, నాయకులు సుంకేట శ్రీనివాస్, సల్లూరి గణేష్ గౌడ్, సింగిరెడ్డి శేఖర్, ఉట్నూరు ప్రదీప్, వేములవాడ జగదీష్, ఆవారి శ్రీనివాస్, అజారుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏక చక్రేశ్వర ఆలయం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-బోధన్

పట్టణంలోని ఏక చక్రేశ్వర శివాలయం 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ సుప్రియ, ఆలయ కమిటీ చైర్మన్ బీర్కూర్ శంకర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి రవీందర్ , ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని ఒకరి ఆత్మహత్య

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తితో ఇంట్లోనే ఉరి వేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్ వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన చిరునాంజి బాలకిషన్ (54) పక్షవాతం వచ్చి రెండు కాళ్లు ఎడమ చెయ్యి పనిచేయక అనారోగ్యానికి గురయ్యాడు. కొన్ని రోజులు నిజామాబాద్ మనోరమ హాస్పిటల్ లో చికిత్స తీసుకొని ఇటీవలే ఇంటికి వచ్చాడు. ఎడమ చేయి మాత్రం పని చేయడం లేదు. ఇంటి వద్దనే ఉంటూ చెట్ల మందులు కూడా వాడుతున్నాడు. అయినప్పటికీ ఆరోగ్యం బాగు కాకపోవడంతో నేను ఇక ఏ పని చేయను, నా ఆరోగ్యం బాగుపడదని మానసికంగా కంగిపోయాడు. జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వివరించారు. మతుడి భార్య ధనలక్ష్మి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

20న నులిపురుగుల నివారణ దినోత్సవం నిర్వహించాలి

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న ఎంఈవో

ఈనెల 20న నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను తప్పనిసరిగా వేయాలని బోధన్ ఎంఈఓ నాగనాథ్ అన్నారు. శుక్రవారం బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధ్యాయుల, ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు నులిపురుగులతో అనారోగ్యానికి గురై బలహీనంగా తయారవుతారని అన్నారు. దాంతో చదువుపై దృష్టి పెట్టలేక పోతారని, కావున నులిపురుగుల నివారణకు ప్రభుత్వం అందించే మాత్రలను వైద్య సిబ్బంది సూచనలతో తప్పనిసరిగా వేయాలని ఆయన సూచించారు. మధ్యాహ్న భోజనం చేసిన అనంతరం అరగంట తర్వాత ఈ మాత్రలు వేయాలని పేర్కొన్నారు. సమావేశంలో డాక్టర్ సమత, మండల నోడల్ అధికారి నాగయ్య, పాల్గొన్నారు.

చందూర్‌లో అల్లం ప్రభు జాతర

నేడు కుస్తీ పోటీలు

నవతెలంగాణ-వర్ని

చందూర్ మండల కేంద్రం పరిధిలోగల శివాలయ అల్లం ప్రభు జాతర ఘనంగా జరుగుతుందని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. శుక్రవారం రాత్రి అగ్నిగుండం నిర్వహించి జాతర కొనసాగుతుందని చెప్పారు. శనివారం కుస్తీ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కుస్తీ పోటీల్లో పక్క ప్రాంతాల మలయోధులు పాల్గొంటారని అన్నారు. ఈ జాతరకు ప్రతి ఏడాది వేల సంఖ్యలో భక్తులు దర్శనం నిమిత్తం వస్తు ఉండటం గమనార్హం.

నాలుగు తులాల చైన్ చోరీ

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని మానిక్ బండారు గ్రామ శివారులోని ఆర్టీసి కాలనీలో శుక్రవారం ఓ మహిళ మెడలో నుంచి చైన్‌ను బైక్‌పై వచ్చిన వ్యక్తులు ఎత్తుకెళ్లారు. నాలుగు తులాల బంగారు గొలుసు లాక్కొని దొంగలించినట్లు స్థానికులు తెలిపారు. బాధితురాలు ప్రమీల నిజామాబాద్ నుంచి ఆటో దిగి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో దుండగులు బైక్‌పై వచ్చి చైన్ లాక్కెళ్లారు. బాధితురాలు లబోదిబో మని అరవడంతో స్థానికులు చేరే లోపు దుండగులు పరారయ్యారు. కుటుంబీకులు, స్థానికులు చైన్ స్నచింగ్ దొంగల కోసం గాలించారు. వారు దొరుకలేకపోవడంతో పోలీసులకు సంచారం అందించి కేసు నమోదు చేశారు.

నెగ్గిన అవిశ్వాస తీర్మానం



మాట్లాడుతున్న అధికారి శ్రీనివాస్

నవతెలంగాణ-సిరికొండ

సిరికొండ సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి పైన డైరెక్టర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. గత నెల 12న సొసైటీ పరిధిలో 13 మంది డైరెక్టర్లు ఉండగా 9 మంది సొసైటీ డైరెక్టర్లు కలిసి తీర్మాన పత్రాన్ని డి సి ఓ సింహాచలానికి విషయం విదితమే. ఈరోజు సొసైటీ చైర్మన్ కార్యాలయంలో 11 మంది డైరెక్టర్లతో జిల్లా సహకార ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం ఫిర్యాదు మేరకు ఒకరు ఇద్దరు మినహా మిగతా వారంతా చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఫిలిప్ ఇద్దరిపై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా చేతులెత్తారు. ఈ సందర్భంలో జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సొసైటీ డైరెక్టర్లు 11 మంది హాజరయ్యారు అందులో పది మంది చేతులెత్తారని, దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గినట్టేనని తెలిపారు. ఉత్తర్వులు జారీ చేసే సమయంలోనే వెబ్‌సైట్ నుండి హైకోర్టు ద్వారా అటాచ్మెంట్ వచ్చిందని, దాన్ని చూడగా మీటింగ్ కండక్ట్ చేసుకోవచ్చని, ఫలితాలు మాత్రం ఈనెల 15 నాడే విడుదల చేయాలని అన్నారు. కోర్టు ఆదేశాలను గౌరవిస్తూ ప్రొసీడింగ్స్ రికార్డ్స్ తీసుకున్నారని, 15 తర్వాతనే విడుదల చేస్తామని తెలిపారు. అప్పటివరకు యథావిధి గానే విధులు నిర్వహిస్తారని, అప్పీలు చేసుకోవడానికి వారికి సమయం ఇచ్చారని తెలిపారు

గంగాజలాలకు వెళ్లి ఒక మృతి

నవతెలంగాణ-నందిపేట్



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబీకులు

ఊరంతా ఆనందంగా నిర్వహించు కుంటున్న జాతర వేడుకల్లో విషాదం చోటుచేసుకుంది. గ్రామదేవతలకు గంగా జలాలు తీసుకురావడానికి వెళ్లిన వ్యక్తి గోదావరిలో నీట మునిగి మృతిచెందాడు. ఈ విషాద ఘటన డొంకేశ్వర్ మండలంలోని నికాల్‌పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గామస్తుల వివరాల ప్రకారం... శుక్రవారం నికాల్‌పూర్ గ్రామంలో ముత్యాలమ్మ జాతర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గంగాజలాలకు గోదావరికి వెళ్లారు. అందులో భాగంగా స్నానాలు చేస్తుండగా సాద భోజన్న(35) నీట మునిగాడు. ఆయనతోపాటు ఉన్నవారు గమనించి వెతికినా ఆచూకీ లభించలేదు. అనంతరం స్థానిక జాలర్లు రెండు గంటలపాటు వెతకగా మృతదేహం లభించింది. పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

గంగాధరకు నివాళులర్పించిన పాత్రికేయులు

నవతెలంగాణ-కోటగిరి



నివాళ్లు అర్పిస్తున్న పాత్రికేయులు

సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ ప్రథమ వర్థంతి సందర్భంగామండల కేంద్రంలో శుక్రవారం మండల పాత్రికేయులు గంగాధర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. పాల్గొన్న వారిలో హనుమంతరావు, రాములు, శ్రీకాంత్, గంగాధర్, పెంటయ్య, రాము తదితరులున్నారు

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు లోలపు గౌతమి, తహసిల్దార్ ఆంజనేయులు చేతుల మీదుగా లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను శుక్రవారం అందజేశారు. ఎంపీపీ అధ్యక్షురాలు గౌతమి మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి పేదింటి ఆడబిడ్డలకు పెళ్ళికి వరంగా మారిందన్నారు. దేశంలోనే ఈ పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలోని44మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాలేరు శేఖర్, ఎంపిటిసి సభ్యుడు మైలారం సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు అజ్మత్ హుస్సేన్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మల్లేష్, డిప్యూటీ తహసిల్దార్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళి, సుమన్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని ఐఅండ్‌బి, సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాలూరు, ఖానాపూర్‌లో వికసిత్ భారత్ యాత్ర పేజ్-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్‌డిఎం యు.నాగశ్రీనివాసరావ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంాంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ మాలిక్, డాక్టర్, అగ్రికల్చర్, మెప్మా ఇతర శాఖల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

16న సమ్మెను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బోధన్

ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు మల్లేష్ అన్నారు శుక్రవారం బోధన్ మండలం ఊట్పల్లి గ్రామంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బంద్ చేపట్టినట్టు తెలిపారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్, పెట్టుబడిదారులకు అనుకూల విధానాలను అనుసరిస్తూ కార్మిక చట్టాలను రద్దు చేశారని అన్నారు. వాటిని వ్యతిరేకిస్తూ 16న జరిగే సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శనివారం | ఫిబ్రవరి 10, 2024 | www.navatelangana.com

కంచి పీఠం ద్వారా ప్రశంసలు అందుకున్న తడపాకల్ విద్యార్థులు



నవతెలంగాణ-ఏర్గట్ల

కంచి కామకోటి పీఠాధిపతి చంద్రశేఖరేంద్ర సరస్వతి 30 వ ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని, గత నెల 8న నిర్వహించిన మహాభారత పద్య సుమార్చనలో తడపాకల్ విద్యార్థులు పాల్గొన్నారు. 108 పద్యాలను చక్కగా ధారణ చేసినందుకు పీఠం తరపున విద్యార్థులకు ఆధ్యాత్మిక పుస్తకాలను, ప్రశంసలు అందించినట్టు తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. పీఠం వారు అందించిన పుస్తకాలను ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఇందులో ఉపాధ్యాయులు రాములు, సుధాకర్, గంగాధర్, నాగప్ప, కృష్ణప్రసాద్, నరేందర్, రవి, సుజాత, విజయ, స్వప్న పాల్గొన్నారు.

సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-లింగంపేట్

ఈనెల 13న నల్లగొండలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ స్థలాన్ని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త జాజాల సురేందర్ శుక్రవారం పరిశీలించారు. రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ నాయకత్వంలో నల్లగొండలో జరగబోయే భారీ బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించిన అనంతరం పలు సూచనలు సూచించారు. ఆయన వెంట నల్గొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, క్రాంతి కిరణ్, సైది రెడ్డి తదతరులు ఉన్నారు.



నాగన్న బావిలో చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



స్థానికులతో కలిసి పూడిక మట్టిని తొలగిస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

పునరుద్ధరణతో పూర్వ వైభవం

- భావితరాలకు చారిత్రక కట్టడాలు చూసే భాగ్యం కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-లింగంపేట్

చారిత్రక కట్టడాలు, పురాతన బావుల పునరుద్దీకరణ చేయడంతో భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని చారిత్రక కట్టడాలకు పూర్వ వైభవం వస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జతేష్ వి పాటిల్ అన్నారు. గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని చారిత్రక కట్టడమైన నాగన్న బావి లో చేపట్టిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని అందరిని ఉత్సాహపరుస్తూ బావిలో ఉన్న చెత్తాచెదారం, పూడిక మట్టిని తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతో విశిష్టత ఉందని, నాటి కాలంలోనే ఎంతో ముందు చూపుతో చెక్కుచెదరని విధంగా నిర్మాణాలు గావించారని, అట్టి కట్టడాలను, బావులను పరిరక్షిస్తూ పునరుద్ధరించవలసిన ఆవశ్యకత మనపై ఉందని అన్నారు. నిర్మాణాల పరిరక్షణ, బావుల పునరుద్ధరణ వల్ల భావితరాలకు పురాతన కట్టడాలప్రాముఖ్యత తెలుస్తుందని, బావులు కూడా పునరుద్ధరింపబడి జలకళ సంతరించుకుంటుందని అన్నారు. పూడికలు తీయడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఇటీవలే బిక్కనూరులోని సిద్ధిరామేశ్వర ప్రాంగణంలోని కోనేరు దాతల సహకారంతో పునరుద్ధరించామని అన్నారు. నాగన్నబావి పునరుద్ధరణ పనులు కూడా గత కొద్దీ రోజులుగా సాగుచున్నాయని, ప్రజలలో, యువతలో ఉత్సాహం నింపి బావిలో ఇంకా మిగిలిన మట్టిని పూర్తిగా తొలగించాలనే ఉద్దేశ్యంతో శ్రమదాన కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.

ప్రతి ఒక్కరు తమ ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అదేవిధంగా పరిసర ప్రాంతాలను, గ్రామాన్ని శుభ్రముగా ఉంచుకోవాలని అన్నారు. చెత్తను బయట వేయరాదని, తడి, పొడి చెత్తను వేరు చేసి షెగ్రిగేషన్ షెడ్ కు తరలించాలని,మురుగు కాలువను శుభ్రం చేయాలని అన్నారు. నీరు నిలువ ఉండకుండా చూడాలని, వాటరింగ్ డే లో భాగంగా మొక్కలకునీళ్ల పోయాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ బీసుధాకర్, ఎంపిడిఓ మల్లికార్జున్, ఎంపీ ఓ ప్రభాకర్ చారి, ఎపిఎం శ్రీనివాస్, ఎపిఓ అన్నపూర్ణ, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ ఐకెపి సీసీలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ సమాఖ్య మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు లారీ ఢీకొని డ్రైవర్ మృతి

నవతెలంగాణ-భిక్కనూర్



ప్రమాదవశాత్తు లారీ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనగా లారీ డ్రైవర్ మరణించిన ఘటన భిక్కనూర్ శివారులో 44వ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూర్ పట్టణ శివారులో 44వ జాతీయ రహదారిపై ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన లారీ డ్రైవర్ అనిల్ కుమార్ (36) గురువారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొనగా లారీ స్టీరింగ్‌లో ఇరుక్కుని అనిల్ అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు.

మురికి కాల్వలు శుభ్రం



గ్రామంలో మురికి కాలువను శుభ్రం చేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-నందిపేట్

మండలంలోని వెల్మల్ గ్రామంలో మురికి కాల్వలను ప్రత్యేకాధికారి కిరణ్ కుమార్ శుక్రవారం కార్మికులతో శుభ్రం చేయించారు.సర్పంచ్ ల పదవీ ముగియడంతో అధికారులు గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తు పనులన్నీ పూర్తి చేస్తున్నారు.ఆయన వెంట సెక్రటరీ రంజిత్, వైస్ ఎంపిపి దేవేందర్ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సాతెల్లిలో రేషన్ దుకాణం ఏర్పాటు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలం సాతెల్లి గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న రేషన్ దుకాణ సమస్యను ఎమ్మెల్యే పరిష్కరించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. సాతెల్లి గ్రామస్తులు తమ గ్రామం నందు రేషన్ షాపు లేకపోవడంతో పక్క గ్రామానికీ వెళ్లి రేషన్ అందుకుంటున్నామని, గ్రామంలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని కోరడంతో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు స్పందించి ఏర్పాటు చేయించినట్టు తెలిపారు.

రామారెడ్డి ఎస్ఐ బదిలీ

నవతెలంగాణ-రామారెడ్డి

రామారెడ్డి ఎస్సైగా ఏడు నెలలుగా పని చేస్తున్న సుధాకర్ బదిలీ అయ్యారు. ఎన్నికల్లో భాగంగా ఆయనను బదిలీ చేసి, పిట్లం ఎస్సై విజయ్ కుమార్‌ను రామారెడ్డి ఎస్ఐగా నియమించారు. సోమవారం సుధాకర్ బదిలీపై వెళ్లనుండగా, విజయ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం.

నేడు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నిజామాబాద్

టాటా ఏఐఏ లైఫ్ ఇన్సురెన్స్ కంపెనీ 23 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో నేడు(శనివారం) ఉదయం 10.00 గంటలకు నిజామాబాద్ బ్రాంచ్‌లో అడ్వ జైర్లు ,లీడర్లు, ఉద్యోగులు సంయుక్తంగా సామాజిక సేవలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ మేనేజర్ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరంలో ఉత్సాహవంతులు పాల్గొని రక్తదానం చేసి ఇతరులకు ప్రాణదాతలుగా నిలవాలని, సమాజానికి తమ వంతు భాధ్యతను నిర్వర్తించడానికి ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్నారు.

నేడు పిడిఎస్ బియ్యం బహిరంగ వేలం

నవతెలంగాణ-బోధన్

రెండు సంవత్సరాల క్రితం సీజ్ చేసిన పీడీఎస్ బియ్యం రైస్ మిల్లులో, ఎంఎల్ఎస్ పాయింట్లో నిల్వ చేయడం జరిగిందని, ఆ బియ్యాన్ని ఈనెల 10న బోధన్ మండల తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గలవారు 10వేల రూపాయల ధరావతు సొమ్ము డీడీ రూపంలో చెల్లించి ఈ వేలంలో పాల్గొనాలని బోధన్ తహశీల్దార్ గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటన తెలిపారు. మొత్తం 416 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మండల స్థాయి సైన్స్ డే పోటీలు

నవతెలంగాణ-ఆర్మూర్

జాతీయ సైన్సు దినోత్సవం సందర్బంగా తెలంగాణ శాస్త్ర సాంకేతిక మండలి, పర్యావరణ పరిరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం సుస్థిర భవిష్యత్తు కోసం విజ్ఞాన శాస్త్రం అనే అంశంపై మండల స్థాయిలో నాలుగు విభాగా ల్లో పోటీలు మామిడిపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించా రు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు రవీందర్ అధ్యక్షతన రమేష్, మల్లేష్, మోహన్ ఉపాధ్యాయులు ఈ పోటీలను నిర్వహించారు. ఉపన్యాస, పాటలు, డ్రాయింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 12న సోమవారం జిల్లాస్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు.



మామిడిపల్లి పాఠశాలలో బహుమతుల ప్రధానం

వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్ పాఠశాలలో..

మండలంలోని అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రాథమిపాధ్యాయులు రవిచందర్, పసుపుల రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పిఆర్‌టియు ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పిఆర్‌టియూ భవన్ లో అధ్యక్షులు ఇట్టం గోపాల్ సంఘ పతాకాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సీనియర్ నాయకులు, కార్యకర్తలు నూకల విజయ సారథి, వేముల ప్రకాష్, శ్రీదేవి, చంద్రశేఖర్ రెడ్డి, రాజమణిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పత్రికా సంపదకులు వెంట జలంధర్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మండల అధ్యక్షులు ఇట్టం గోపాల్, డివిజన్ ఇన్చార్జ్ లక్ష్మణ్ పటేల్, అర్బన్ అధ్యక్షులు రవికుమార్, ఆలూరు మండల అధ్యక్షులు అశ్వక్ హైమద్, అర్బన్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి సంఘం అశోక్, సౌడ సంతోష్, మండల సీనియర్ నాయకులు, స్టేట్ అసోసియేట్లు జి.ఎల్ చలం, కే శ్రీనివాస్ రెడ్డి, విజయ సారథి, ఏం లింబాద్రి గౌడ్ మోహన్ దాస్, కృష్ణారెడ్డి, రామచందర్ గంగాధర్, స్. జీ. శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, సిరిల్ రావ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్, ఆర్మూర్ మండల అసోసియేట్ అధ్యక్షులు నరసింహారెడ్డి, స్టేట్ సెక్రెటరీ రాజేందర్, రాకేష్, రిటైర్డ్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, అర్బన్ వైస్ ప్రెసిడెంట్ కవిత, పిఈటీ రాజు, అర్బన్ సెక్రెటరీ విజయ ప్రకాష్ పాల్గొన్నారు.



సన్మానిస్తున్న నాయకులు

ఇటుక బట్టీలు తనిఖీ

నవతెలంగాణ-బాల్కొండ



మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇత్వార్ పేట్, బస్సాపూర్ గ్రామాల్లో ఇటుక బట్టీలను శుక్రవారం బాల్కొండ ఎస్సై కే.గోపి తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఇటుక బట్టిల్లో పనిచేస్తున్న కూలీల వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం ఇటుక బట్టీల యజమానులతో కార్మిక చట్టాలను కచ్చితంగా పాటించాలన్నారు. వారికి సరైన వసతులు కల్పించాలని సూచించారు. కూలీల పిల్లలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు.

మద్దికుంట ఆలయంలో ప్రత్యేక పూజలు

- మాఘమ అమావ్యాస వేళ
- ఆర్టీసీ బస్సులు లేక భక్తుల ఇక్కట్లు

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట లో వెలిసిన శ్రీ స్వయంభు బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కోనేటిలో మాఘము స్నానాలు ఆచరించి, ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తుల కోసం అన్ని ఏర్పాట్లను చేసింది. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



రామారెడ్డి : మద్దికుంట ఆలయంలో అన్నదానం

మాగమా అమావాస్య పురస్కరించుకొని గతంలో ఆర్టీసీ మూడు బస్సులను నడిపేది. ఈ సంవత్సరం ఓకే బస్సును నడపడంతో భక్తులు, సందర్శకులు ఇక్కట్లు పడ్డారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించటం, కాలినడకతో వెళ్తూ ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సందర్శకులు కోరారు.

స్థానిక జెడ్ పి టి సి నా రెడ్డి మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాతలుగా బసవపురం గీతా రాణి- సంతోష్ గౌడ్, బొమ్మిడి నవ్య- సంతోష్ రెడ్డి, వడ్ల యమునా- బ్రహ్మాచారి, జూపల్లి లతాశ్రీ- తిరుపతి రెడ్డి నిర్వహించారు. ఆలయ కమిటీ, ఆలయ పూజారులు, అన్నదాతలను శాలువాతో సన్మానించి, స్వామి వారి జ్ఞాపకం, తీర్థ ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోజారి లచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన పూజారి ప్రభాకర్ స్వామి, గణేష్ స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్ద వాగులో స్నానాలు

లింగంపేట్ : మాఘమ అమావాస్యను పురస్కరించుకొని లింగంపేట సమీపంలోని పెద్దవాగులు పెద్ద ఎత్తున భక్తులు స్నానాలకు వెళ్లారు. అనంతరం పెద్ద వాగు సమీపంలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శ్రీ సాయి కృష్ణ ఆగ్రోస్ ప్రైవేట్ లిమిటెడ్ యజమాని మ్యాడాం వెంకటలక్ష్మి రవికుమార్ గుప్తాలు శ్రీ సాయి కృష్ణ ఆగ్రోస్ ఫారంలో మాగం అమావాస్య సందర్బంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మాఘ అమావాస్య పూజలు

నాగిరెడ్డి పెట్ : మాఘ అమావాస్య సందర్బంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయాల సమీపంలో గల కోనురులల్లో, నదులలో స్నానాలు చేశారు. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోలి లింగాల గ్రామ శివారులో గల మంజీరా నది ఒడ్డునగల స్వయంభు లింగేశ్వర దేవాలయం వద్ద గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని ప్రత్యేక పూజలు, అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మల్లికార్జున స్వామి ఆలయంలో..

దోమకొండ : దోమకొండ మండల కేంద్రంలో గుండ్ల చెరువు వద్ద గల కటికము మల్లేశుని ఆలయాన్ని ప్రజా ప్రతినిధులు, భక్తులు ప్రజలు దర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి ఆయా గ్రామాల నుండి ప్రజలు జాతర సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



లింగంపేట్‌లో...



నాగిరెడ్డిపేట్: ఆలయంలో పూలలు చేస్తున్న భక్తులు